
గ్రంథము:—



రత్న పేటిక
గ్రంథకర్త:—
మ॥ కృష్ణమూర్తి.
ఇదియొక యద్భుతమైన డిటెక్టివ్ నవల. ఈగ్రంథము పేరుబట్టియే ఇదియెట్టి నవలయై యుండవలెనో యూహింపుడు. చక్కని కాగితము. నిండు కేలికో బైండు. విలువ రూ 1.
(ఖర్చులుగాక)

ప్రతిభ

ప్రథమ ఖండము.

ప్రథమ పరిచ్ఛేదము.

ఆంగ్లేయ సైన్య సంరక్షకుఁడనుద్యోగస్థుఁడనై కొంతకాలము ధనాధ్యక్షునిక్రింద పనిచేసితిని. ఎన్ని విధముల ధనార్జనోపాయములు నెరపినను గత్యంతరము లేకపోవుటంబట్టి, సర్కారు నుద్యోగము నాశింపవలసి వచ్చెను.

రాజకీయశాఖాలయములయందు కొన్ని మాసముల పర్యంతముద్యోగము నిర్వర్తించి, రావల్పిండికి బయలు వెడలితిని. అచటంగల 17-వ భాగమగు సిక్కుచమూ సమూహమునకు సంబంధించిన కార్యాలయమున, నుద్యోగముం జేయుచుంటిని. కాని, నా దౌర్భాగ్యవశమున, శీఘ్రకాలములోనే, కాబూలు యుద్ధము సంప్రాప్తించెను.

ఆ 17-వ శతాబ్దమున సిక్కుజనుల సమూహములు యుద్ధకాంక్ష భారము వహించి, కాబూలునకుఁ బయనమయ్యెను. నేను సహితము వారు చేరినవాఁడ నగుటచేఁ బయనము సాగించితిని. ఒక సంవత్సరము పర్యంతము ఆఫ్గనిస్థానమున నుద్యోగము నిర్వహించుచుండఁ గాలక్రమమున, ననారోగ్యమునఁ బడి, శరీర పీడఁ జెందితిని. కష్టముపై సెలవుఁ గైకొని, దేశమునకు [illegible]చుకొంటిని. అయిన నామిత్రులు కొందఱు దేశగమనమునకుఁ బూనుకొనుట శ్రేయస్కర[illegible] [illegible]మమునఁ గొంతకాలము శరీరారోగ్యదశ [illegible] మేలుగ నుండుననియు, [illegible], [illegible] పలికివచ్చినది. కొంతకాలము [illegible] శరీరము మేలుగను, అనంతరము నిజదేశమునకుఁ బ్రయాణించుకొని, [illegible] నకు బయలువెడలితిని. నాకుఁ గొంత ప్రియముగు [illegible]స్థానమునఁ జేరి, నివసింపదగిన, స్థలము గృహము నొకటిగ నిర్ణయించుకొని, చతుష్పథమార్గమునఁ జేరితిని. [illegible] [illegible] గలయుండు సమయమున, హఠాత్తుగ నా వెనుకభాగమునుండి [illegible], నాభుజముఁ దట్టుచు "[illegible] [illegible]గారా" యని ప్రశ్నించెను. [illegible] యున్న నేను సందేహమున వెనుకకుఁ దిరిగి, చూచి, [illegible], నాకు గొప్ప చుట్టముగ నివసించియున్న, దామోదర ప్రసాదును గుర్తించితిని. ఆతఁడు యూరోపు న్యాయవాదిగ నుండెను.

అపరిచిత స్థలమున, పరిచితమైన ముఖమండలము ప్రత్యక్షమైనప్పుడు, నేఁ జెందిన యానందమెట్టిదో, యనుభవజ్ఞులూహింపఁదగినది.

రామప్ర—కాబూలునుండి రాకయెప్పుడు? దయఁదలంచి యీ నిర్భాగ్యునకొక్క యుత్తరమైన వ్రాయకుంటిరి గదా?

నేను—సేనతోఁబోయి, నేనెట్టి యవస్థలనుఁ బొందితినో మీరెఱింగియున్నారు.

రామప్ర—అవును. మీ శరీరమెంతయు శుష్కించియున్నది. కొంతకాలమీ దేశమున నివసించి, యారోగ్యముఁ బడసినపిమ్మట తిరుగఁబోయెదరు గాఁబోలు.

నేను—అవును. కొంతకాలమిచట నివసింప నిశ్చయించుకొంటిని. అయిన వాసస్థలము నెలవుఁ గనుఁగొంటిని.

రామప్ర—నివాసమెక్కడ?

నేను—అందుఁగూర్చియే విచారించుచుంటిని. జన బాహుళ్యపు స్థలమున నివసించుట, నారోగ్యమునకు విరుద్ధముగ నున్నది. ఏకాంతప్రదేశము నాకుఁ గనఁబడలేదేమో గదా? నాకుఁదగిన యిల్లు చేకూర్పవలసిన భారము మీపైనున్నది.

రామప్ర—తప్పకుండ. ఈదినమున, నాయింటనుండుడు మనస్కుఁడనై నివాసముఁగూర్చి ప్రయత్నించెదను.

నేను—అతఁడెవ్వఁడు?

రామప్రభ—అతఁడు వంగదేశీయుఁడే. ఇపుడు లాహూరు నకుఁ దత్రకర్తయై వచ్చియుండును. కొంత కాలమిచట నుండవచ్చును. కాని యాతనితో మీకు పొందిక యగునో కాదో చెప్పఁజాలను.

నేను—ఏమిచేత?

రామప్రభ—లోకమునందు సనేకులకు లోపములుండును గదా?

నేను—ఉండుఁగాక. అంతమాత్రమున నేమి? మన మేకదేశస్థులమైయున్న కష్టసుఖములఁ జెప్పుకొనవచ్చునుఁగదా?

రామప్రభ—అట్లయిన మఱివిళంబమేల? రండు. అతని తో మిమ్ము పరిచయముఁగూర్చెదను. నాయింటికి సమీపమున, నొక మంచి యిల్లున్నది. మీరిరువురు నందు నివసింప యోగ్యమైయుండును.

నేను—అతఁడిప్పుడెక్కడ?

రామప్రభ—ముసాఫరుఖానాలో నున్నాఁడు. (బాటసా రులు నివసించుటకు నిర్మింపఁబడిన యాలయము.)

ఆశ్చర్యమున నేను "ముసాఫరుఖానాలోనున్నాఁడా?" అని ప్రశ్నించితిని.

రామప్రభ—అవును. మాటలాడిన సర్వము విశదమగును. మేమిరువురము ముసాఫరుఖానాకు బయలువెడలితిమి. ఆ స్థలమునఁ జేరి చూడ, నొక వంగదేశీయుఁడు కొన్ని కాగిత

ములఁ జూచుచుఁ గూర్చుండి యుండెను. మేము వచ్చిన జాడ నెఱింగి చమకితుఁడై రామప్రసాదుఁ గాంచి “రండు. రండు. ఏమి సుదినము” అని పలికెను.

రామప్ర—తొలుత మీ యిరువురకుఁ బరిచయముఁ గూర్పవలసి యున్నది. ఈతఁడు మనదేశీయుఁడు డాక్టరు బాసుగారు.

అని యిట్లుపలికి రామప్రసాదు నావైపుఁ దిరిగి, యాతనిఁ జూపి, “యీగోవిందబాబుగారు మనకు విశేషబంధువు” అని వచించెను.

అనంతరము గోవిందబాబు శీఘ్రముగ లేచి నాకరముఁ బట్టుకొని “కాఁబూలునుండి యెపుడువచ్చితిరి” అనిపలికెను. నేనాశ్చర్యమున “దమరెట్లు నన్నెఱుంగుదురు.” అని జిజ్ఞాస జేసితిని. ఆతఁడు చిఱునగవున “నెఱుంగ కేమి? తమతో సంభాషింప నభిలాష నాకు మెండుగ గలదు. దేశస్థుడు విదేశమునఁ గనఁబడునపుడు నిశ్చయముగ సంతోషము కలుగును.

రామప్రసాదు మాయిరువురఁగాంచి “మీరిరువురు నివాస యోగ్యమైన గృహమునకు నాతురతఁ గలిగి యున్నారు. మాయింటికి సమీపమునంగల గృహమున మీరిరువురు నివసింపవచ్చు” నని పలికెను.

గోవిం—అట్లయినఁ గావలసినదేమున్నది? ఇరువురము

గలసి మెలసి యుండుటకు బూర్వమించుక పలుకవలసి యున్నది. నేను పొగాకు విశేషముగ నుపయోగించువాడను. ఇందుకెట్టి యాతంకము లేకున్న నేను నివసింప నంగీకరింపగలను.

నేను—నాకట్టి యాతంకము లేదు. నాకుసహితమట్టి యభ్యాసమున్నది.

గోవిం— అట్లయిన సరియే. అంత్యనిష్ఠురము కన్న నాది నిష్ఠురము మేలుగదా యని యట్లంటిని. నాకప్పుడప్పుడొక వ్యాధి పీడించుచుండును. అట్టితఱి నేను మౌనము వహించి యుందును. క్రమముగ రెండు మూడు దినంబులకు నివారణమగును.

నేను—దైవము మనయిరువురకు ననుకూలము గలిగించినాడు. అట్లయిన, నొకరికొకరు, తోడ్పడ వలనుపడును.

గోవిం—అట్లయిన సరియే. నాతోఁ బ్రసంగింప, నప్పుడప్పుడు పరులు వచ్చుచుందురు. మీకెట్టి యడ్డంకియు నుండదని తలంచెదను.

నేను—మీకొఱకైన నాకొఱకైన నెవరైన వచ్చునప్పుడెవరికైన, కష్టమేముండును ?

గోవిం—నేనప్పుడప్పుడు చితారు వాయించుచుందును. మీరు సంగీతప్రియులైన నెట్టికష్టముండదు.

నేను—సంగీతమనిన, నా చెవిఁగోసి యిచ్చెదనే.

గోవిం——మంచిది. చాల యనుకూలముగ నున్నది. పలుక వలసినరీతి ననుసరించి పలికితిని. విశేష మేమియు లేదు.

ఈవిధముగఁ బలుకుచున్న యితని సంభాషణము విని, యాశ్చర్యముఁ బొందితిని. అనంతరము నేనతనిం గాంచి "చూచితిరిగదా నాయారోగ్యస్థితి. ఈపురమునఁ గొంత కాలముండ నిశ్చయించుకొంటిని" అని పలికితిని.

గోవిం——శరీరమాద్యం ఖలుధర్మసాధన మ్మని, యారోగ్యము ముఖ్యముగఁ జూచుకొనవలెను.

అని యిట్లుపలికి గోవిందబాబు రామప్రసాదుఁ గాంచి, "నకువుడొకమారా గృహముఁజూచుట మంచి" దని యని యెను. అనంతరము మేము మువ్వురమొక బండిపైఁ గూర్చుండి వెడలితిమి. రామప్రసాదు, గమ్యస్థానముఁజేరిన యనంతరము, మమ్మొక గృహమునకుఁ గొంపోయెను. ఆ యిల్లు నివాసయోగ్యముగ నున్నది. నలుగడలఁ గల ప్రాకారముతో, నాయిల్లు సురక్షితముగ నున్నదని చెప్ప వచ్చును. పెరటిలో నుద్యానవనము సహితము గలదు మాయిరువురకా గృహము చాల యనుకూలముగ నున్నది. ఆదినముననే, మేమా గృహమునఁ బ్రవేశింప నిశ్చయించు కొంటిమి. అనంతరము సంధ్యాసమయమునకుఁబూర్వము, మేమిరువురమాగృహముఁ జేరితిమి. రామప్రసాదు, మా

యందు దయయుంచి, వంటవానిని, సేవకుని నియమించి, మా మేలరయుచుండెను. మమ్ము విడచి, రామప్రసాదు పోవుచుండ, నేనుసహిత మతని వెంబడించితిని. ఆతఁడు చిఱునగవున ననుఁగాంచి, "గోవిందబాబు నెఱింగితిరా" అని పలికెను.

నేను—క్రమక్రమముగ నెఱుంగఁగలను.

ఆతఁడు తిరుగ చిరునగవున "మీరాతని నెఱింగినను నెఱుంగనున్నను, నెఱుంగఁజాలకున్నను, నాతఁడుమాత్రము మిమ్మెఱుంగఁజాలెను. జనులలో బుద్ధిమంతులు సహిత ముందురు." అని పలికెను.

నేను—ఇప్పటి కెఱుంగఁజాలకుంటిని. ఇతని యుద్యోగ ధర్మమెట్టిదో యెఱుంగవలసి యున్నది.

రామప్ర—"క్రమముగ నెఱుంగుదురుగాక" అని పలికి చిఱునగవున తనదారిఁబోయెను.

ప్రతిభ

ప్రథమ ఖండము.

ద్వితీయపరిచ్ఛేదము.

తొలుత, గోవిందబాబుతో నివసించుట కష్టమగునో లేక సుఖమగునోయని వితర్కించితిఁగాని, కాలక్రమమున, నాతని పొందిక, నాకు మోదావహముగ నుండెను. అతఁడింటనుండు నప్పుడు, క్షణమైన వ్యర్థముగ వెచ్చింపక, తన కాగితములఁ దన దినచర్యలఁ జూచుకొను చుండును. భోజనానంతరము సాధారణముగ నతఁడు పైకిఁబోవు చుండును. అప్పుడప్పుడు రాత్రికాలము నందు మాత్రము నాతో నిష్టాలాపములు నాడుచుండును. ఒకప్పుడు తన చిత్తానుసా

ప్రయోగించుచుఁ బాడుటయుఁ గలదు. ఆతఁడీ వాద్యము నందు మిక్కిలి నిపుణుఁడని గ్రహించితిని.

మొదట, నేను భావించిన ప్రకారమునంగాక యతనికి దేశమునందు స్నేహితులు గలరు. ఒక దినమున నతనితో పోలీసిన్‌స్పెక్టరు మాటలాడుచుండుట వినియుంటిని. మఱి యొంకు దినమున సూర్యమల్లుఁడను నొకఁడు వచ్చి యితని తో మాటలాడుటయుం గం[illegible]. వాని కై, సాధారణముగ వచ్చుచుఁ బోవువారుఁ గ[illegible] గాంచితి. ఆతఁడు వారి తో రహస్యముగ ముచ్చటిం[illegible]చుచుండుట, నప్పుడప్పుడు నా వీనులఁ బడియెను. ఆప[illegible]కు లెట్టివో యించుకంతయు నెఱుంగను. ఆపలుకు[illegible] యుండునో, అను కోరిక యు నాకు లేకుండెను. ఆ[illegible]డు నిర్వర్తించు కార్యమెట్టిది యో, నేనెప్పుడైన గ్రహి[illegible]గోరి యుండను. ఒక యింట నుండు నప్పుడు పలుకకుం[illegible]ట లౌకికమునకు విరుద్ధమను తలంపున, నేనప్పుడప్పు[illegible] ముచ్చటించుచుండుఁ గాని, యుతనితో, విశేషపరిచయమునకు మాత్రము, నాహృదయ మొడంబడకుండెను.

ఒక దినమున, నొక వ్రాత పొత్తమతని సమీపమునఁ బడి యుండఁగాఁ గాంచితిని. ఆపుస్తకనామధేయము, [illegible] పర్యవేక్షణమని యొఱిఁగితిని. ఈనూతన నా[illegible] పుస్తకముఁ బఠింప, విశేషకుతూహలము నాహృ[illegible]

నంకురించెను. ఆపుస్తకమెట్టిదై యుండునో, పఠించితిం గాని, విశేషానందముం బొందఁజాలకుంటిని. ఒకమనుష్యుఁ డొక యంశమునం దెంత పర్యంతముఁ దన యావచ్ఛక్తియు నుపయోగింప వలసుపడునో, అంతపర్యంతముఁ దనశక్తి వినియోగింపఁ గలడని మాత్రమే యాపుస్తకమునం గల సారము. ఆకారముచే, నింగితముచే, ముఖస్తావముఁ బట్టియు, సంభాషణముఁబట్టియు, వర్తనముఁబట్టియు చేష్టల బట్టియు నేత్రములఁబట్టియు మనోభావము నెట్టివాఁడైన గ్రహింపఁజాలునని యాపుస్తకమునఁ జర్చింపఁబడియుండెను. మఱియు:—"చింతాశీలుఁడగు లోకజ్ఞుఁడింతకుఁ బూర్వము నేఁదాను సముద్రముఁజూడఁ జాలకున్నను, నుప్పునీటిఁ గాంచునపుడా నీరు సముద్రమున సహితమఁండునని యూహింపఁ జాలినట్లు, సమస్త విషయముల నాలోకజ్ఞుఁడొక యంశముఁ బట్టి గ్రహింపఁజాలును. అట్టి యీ విద్యాభ్యాసము విశేష పరిశ్రమముచే నభివృద్ధిఁబొందును. బహువిధముల లోకము గ్రహింపఁ జాలినగాని, యీపైవిద్యా శిక్ష యలవడను. సమస్త విషయములయందు, దృష్టి నిగిడించినం గాని యీపై తత్వము సాధ్యముగాదు. ఈరూపమున సాధింపఁజాలిన వాఁడు, సమస్త మనుష్య లోక వ్యవహారమునంగల సత్యము గ్రహించి, నిర్విఘ్నముగఁ గార్యముల నిర్వర్తించుకొని, జీవింపఁగలుగును." అనియున్నది.

నేనా గ్రంథమింత పర్యంతము పఠించి, విడచిపెట్టి నేనిట్లు పలికితిని. "చెప్పవచ్చుఁ గాని చేయ సాధ్యముగాదు. ఈ విధముగఁ జేయఁ బూనుకొనిన దుఃఖములు సంభవింప వచ్చును."..... ...

ఆతఁడీ పలుకుల విని, ననుఁగాంచి ఏమనుచున్నారని ప్రశ్నించెను.

నేను—ఈ గ్రంథముఁ గాంచితిని. మీరు సహితము పఠించి యున్నారు. కేవలము చదువుటయుఁ గాక, యచ్చటచ్చట ముఖ్యాంశములక్రింద గీఁతలు గిసియు నున్నారు. ఇట్టి పలుకులఁ బలుకవచ్చుఁ గాని కార్యాచరణము మాత్ర మసాధ్యము. ఈ గ్రంథ కర్తను జన బాహుళ్యము గల, ధూమ శకటమున మూడవ తరగతియందుఁ గూర్చుండఁబెట్టి "అయ్యా! ఈ జనుల మనోభావముల, వారి వారి స్వభావముల నెఱుఁగఁ గలరా" యని ప్రశ్నించునపుడు నిశ్చయాంశము వ్యక్తమగును. అట్లతఁడు చెప్పఁజాలిన, లేక మఱి యెవ్వరైనఁ జెప్పఁజాలిన వేయి రూప్యములనొసంగెదను.

గోవిందబాబు చిఱు నగవున "తమకట్టి యుద్దేశమున్న, మీరు వేయి రూప్యములఁ గోలుపోవుదురనిన సందేహము లేదు. ఈ గ్రంథ కర్తృత్వము నాపై నున్నది." అని పలికెను.

నేను నిశ్చేష్టుఁడనై యాశ్చర్యమునొంది "మీరీ గ్రంథ

మును వ్రాసినారా" ?

అవును. నేనే వ్రాసినవాఁడను. నేను చిన్నతనమున, విన్నంతయుఁ, గన్నంతయు, నించుకంత వ్రాయఁ గలిగితి. ఈయంశములు నా హస్తగతములై యున్నవి. మీరిందుఁ గూర్చి యసంభవమని పలికినారు. ఎంతమాత్రమసంభవము కానేరదు. ప్రయత్నించిన, నంతయు విశదమగును. అసత్యముగాదు, ప్రస్తుతమీవిద్యపై నా జీవితమున్నది.

నేను—ఎట్లు ?

గోవిం—నేను నిశ్చయముగ నొక యుద్యమమున నిమగ్నుండనై యున్నాను. మీరు వైద్యులు గదా ? రోగి యేరోగముచేఁ బీడింపఁబడుచున్నాఁడో, వైద్యుఁడు గ్రహింప జాలుఁగదా ? మీకీ యంశము అనుభవములోనున్నదే గదా ?

నేను—అవునది నిశ్చయమే. ప్రావీణ్యముఁగల వైద్యుఁడు గ్రహింపఁజాలును.

గోవిం—ఆలాగుననే, నేనొక రహస్య పరిశోధకుఁడను. జనులత్యాచారుల దురాచారములచేఁ బీడింపఁ బడునప్పుడు నేను గ్రహింపఁ జాలుదును. సర్కారువారి యాధీనమున నున్న పరిశోధకులు సహిత మప్పుడప్పుడు నన్నడుగు చుందురు. నాకుఁ జెందవలసిన, ధనము సహితము లభించు చుండును.

నేను—మీరు గృహమునందుండియే, విన్నంత మాత్రమున, సత్యాచారుల దురాచారముల గ్రహింపఁజాలుదురా?

గోవిం—అవును. ఈవిద్య నేను బహుపరిశ్రమములచే గ్రహింపఁ జాలితిని. ఇదియే నా యుద్యోగము. అట్లని యెల్లకాలము గృహమునందుండియే పరిశోధించుట లేదు. భరత ఖండమునం గల మహామహులగు రహస్య పరిశోధకులప్పుడప్పుడు నన్నీయంశమున నడుగుచుందురు. అనేకస్థలములనుండి యిందుకొఱకై నన్నుఁజూడ వచ్చుచుందురు.

నేనీపలుకుల కెట్టి ప్రత్యుత్తరము నొసంగకుంటిని. అంత నతఁడు నన్నుఁగాంచి నాపలుకుల యందు మీకు విశ్వాసము చాలకున్నది. నేను మిమ్ము నాటిదినమున "కాబూలు నుండి యెపుడు వచ్చినా" రని ప్రశ్నించితిని. జ్ఞప్తి యున్నదా?

నేను—అవును. జ్ఞప్తి యున్నది.

గోవిం—నే నెట్లెఱుంగఁ జాలితినో మీకు విశదమైనదా?

నేను—నన్నుగూర్చి మునుగా మీతో నెవరైనఁ జెప్పి యుండవచ్చును.

గోవిం—అట్లుకాదు. మీరు వైద్యులని వింటిఁగదా? మీరు ధరించిన దుస్తులఁ బట్టియు, మీరు పాదముల ధరించిన పాదరక్షలఁబట్టియు, మీశరీర జీర్ణావస్థఁబట్టియు, నించుక గ్రహింపఁ గలిగితిని. అనంతరము మీరు కాబూలు

యుద్ధమున కేగి యుందురని యెఱింగితిని. సెలవుఁగైకొని వచ్చియుండ వచ్చును.

నేను—అవును. బాగుగనే యున్నది. ఇందసంభవ మేమియు లేదు. మీ పలుకులఁబట్టియు, మిమ్ముఁజూచియు, జూడ ఫ్రాంసు దేశమునంగల "గోయెందులికో" యను ప్రఖ్యాత రహస్య పరిశోధకుఁడు జ్ఞప్తికి వచ్చును.

చిఱునగవున గోవిందబాబు, "లికో ప్రఖ్యాత పురుషుఁడనుటలోఁ సందేహము లేదు. గాని విజ్ఞాన పురుషుండని మాత్రము చెప్పఁజాలను. లికో చేసిన సాహసములలో నే దానిని జేయఁజాలునో, నేను దాని నొక దినమునఁ జేయఁగలుగుదును.

నేను గోవిందబాబు మాటలచే మిక్కిలి విరక్తిఁజెందితిని. లోకమహంకార పూరితమని భావించితిని. నేనేమియుఁ బలుకక, గవాక్షమునుండి మార్గముఁ జూచుచుంటిని. అంత నొక మనుష్యుఁ డొక గృహముఁ గూర్చి వెదకుచున్నట్లు గ్రహించితిని. నేను గోవిందబాబుఁ గాంచి "మార్గమున నొకమనుష్యుఁడొకగృహముఁగూర్చి వెదకుచున్నట్లున్న"దని పలికితిని. గోవిందబాబా మార్గమునకు ముఖముఁ ద్రిప్పి చూచి, "ఇతఁడా?" అని పలికి, యింతకుఁ బూర్వము సర్కారువారి పటాలములో సుబేదారుగ నుండి, యనంతరమా యుద్యోగమునుండి విముక్తుఁడై, యిప్పుడు

పోలీసు జమాదారుగా నున్నాఁడు.”

నేను—ఈపలుకుల కేమి తెలుపుదు. ఇతఁడు చెప్పినదానిఁ బట్టి యనంతరము విశ్వసింపఁగలను.

ఇట్టి తరుణమున, నాతఁడు మాగృహమును బ్రవేశించి, మమ్ము సమీపించి యిట్లనెను. “గోవిందబాబుగారికై వెదకుచుంటిని. ఈ గృహమాతనిదై యుండునా?”

గోవిం—నేనే, యా గోవిందబాబును. మీకుఁగావలసినదేమి?

అతఁడు గోవింద బాబునకు సలాముజేసి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టరుగారగు సూర్యమల్లుసాహెబువారీ యుత్తరమొసంగిరి.” అని లేఖ నొసంగెను.

గోవిందబాబా లేఖఁగైకొని చదువుచుండెను. నేను వచ్చిన యాతనితో నేమిపనిచేయుచున్నావని ప్రశ్నించితిని. ఆతఁడు “పటాలములో సుబేదారుగా నుండి, యిప్పుడు పోలీసు జమాదారుగా నున్నానని పలికెను. అనంతరము గోవిందదాబునుండి యెట్టి ప్రత్యుత్తరముఁ గైకొనకయే, సలామని చెప్పి యతఁడు పోయెను.

ప్రతిభ

ప్రథమ ఖండము.

తృతీయ పరిచ్ఛేదము.

గోవిందబాబు లేఖఁగల విషయముల నెల్ల గ్రహించి, ననుఁగాంచి "ఈ లేఖఁ గైకొని వచ్చిన జమాందారు నింతకుఁ బూర్వము గాంచియుండు నను నభిప్రాయము మీకుండ వచ్చును. ఏంతమాత్రమీతని ముఖమైనఁ గని యుండను. నామమైన వినియుండను." అని పలికెను.

నేను—అట్లయిన నితఁడు మొదట పటాలములో నున్నట్లు పిదప పోలీసులోఁ జేరినట్లూహించితిరి ?

మందహాసము ముఖమున నంకురింప గోవింద బాబు పోలీస

"గ్రహించుటలో నసంభవ మేమియు లేదు. మీరుసహిత మీవిద్య నభ్యసించినఁ దెలియఁజాలుదురు. ఈ జమా దారుని వక్షస్థలమున నొక పతకము వ్రేలాడు చూడుటఁ గాంచితిని. పతకమనునది సాధారణముగ సిఫాయిలకు లభింపదు. కనుక, సుబేదారై యుండునని యూహించి తిని. పిమ్మట ప్రాయము సహిత మతిక్రమించుటఁ బట్టి యించుక గ్రహించితిని. మఱియుఁ దలపై జమాదారులు చుట్టునట్టి పాగా యుండుటఁబట్టి, పెనషను పుచ్చుకొని పోలీసులో జమాదారుగాఁ జేరి యుండునని యూహించితిని. ~~ఆశాలాశేషములెల్లను~~ముందు దృష్టి నిగిడించి చూచిన యెడల సర్వము తేటతెల్లమై మనోగతమగు ననుటలో సందేహము లేదు." అని పలికెను.

నేను—నిశ్చయముగ నాశ్చర్యము నొంద వలసినదే. సందేహము లేదు. అనంతర మతఁడా లేఖను నాహస్తము నందిడి పఠింపుమని పలుకగా నే బఠింప నారంభించితిని.

"ప్రియ గోవిందబాబూ!

నిన్నటిదినము రాత్రి సిటీమహాలు సమీపమున, భయంకరమైన ఘోరకార్యము సంభవించెను. అది యంత యు నభేద్యమై దురూహ్యమై యున్నది. రాత్రి రెండు గంటల సమయమునకు, రక్షకభటుఁడొక నిర్జన గృహము నందు దీపము వెలుఁగుచున్నట్లు, చూచెను. అటకే,

తలుపులన్నియు వెల్లడిగాఁ దీయఁబడి యున్నవి. ఆయింటి బల్లపై, నొక మృత కళేబరము పడియుండెను. తత్క్షణము నే నెగిరి యటకేగి చూచితిని. అందము చందముంగని నాతఁ, మహారాష్ట్రుని కళేబరముగాఁ గన్పట్టు చున్నది. గృహమంతయు రక్తమయమై యున్నది. మృతకళేబర మున నెట్టి గాయమైనఁగన్పట్టదు. జేబులో నేఁబదిరూప్య ములు, రెండుత్తరములు మాత్రము గలవు. అందొక యుత్తరము పై విలాసము "శంకరరావు పాండురామ్, కేరాఫ్, పోస్టుమాస్టర్, లాహోరని యున్నది. మఱి యొక దాని పై విలాసము "బాలకృష్ణ లక్ష్మణరావు, కేరాఫ్, పోస్టుమేస్టరు, లాహో" రని యున్నది. ఒకటి తెఱవఁబడి యున్నది. మఱియొకటి యట్లు లేదు. అన్ని యు యథాస్థితిలోనే యున్నవి. మీరొకమారు దయయుం చి, వచ్చినట్లయిన సర్వము విశదమగును. మీకు, మాకు లోకమునకు సహితము మేలుగనుండును. మీకై నిరీక్షించు చున్నారము.

ఇట్లు విధేయుఁడు,

సూర్యమల్లుఁడు."

నే నీవిధముగనున్న లేఖఁ బఠించిన యనంతరము గోవింద బాబు ననుఁగాంచి యిట్లనెను. "సూర్యమల్లుఁడు లాహోరు పోలీసువారి ప్రధాన రహస్య పరిశోధకుఁడు. పూర్వమున

గోమొండగిరిలో యిన్‌స్పెక్టరుగ నుండి ప్రఖ్యాతిఁ గాంచిన యతండు, నాకడకప్పుడప్పుడు వచ్చుచుండెడు వాఁడు. అతని పేరు రామసింహుండు. వీరిరువురు బంధువులు. వీరిరువురు మిక్కిలి స్నేహితులైనవారు. వీరు రహస్య కార్యముల భేదించుటయందు పేరుపడినవారు. ఈ ఘోరకార్యముల భేదింప నెట్టియుపాయమునైన గ్రహింపఁజాలక నన్నుఁగోరుచుందురు ఇట్టికార్యములయందుపయోగించునంత యుపాయము వారెఱుంగఁ జాలిన, నిర్విఘ్నముగ, చాతుర్యముఁ జూపఁ జాలుదురు."

అతండీవిధముగఁ బలుకుచుండ నేను మిక్కిలి యాశ్చర్యమున మ్రాన్పడియుంటిని. అనంతరము నేనించుక చనవుఁ గైకొని "ఇఁక మీ కాలహరణము చేయరాదు. మీకై శకటముఁ దెప్పించెదు" నని పలికితిని. అతండు చిఱునగవున, "నేనచటికిఁబోవ నిశ్చయించుకొనలేదు" ని పలికెను.

నేను—ఎందుచేత. మీ కీకార్యముఁ బూనుకొన నిచ్ఛ లేకున్నదా ?

గోవిం—నేనీ కార్యమునఁ బనిచేసి, సాధించిన, యూ మెప్పు, వారికిఁ జెందుఁ గాని, నాకుఁ జెందునా ?

నేను—కార్యము సాధించిన యనంతరము, మీ సహితము మెప్పొందకుందురా ?

గోవిం—మీకు నాయాశీర్వచనములు. మీరు నాతో వచ్చెదరా ? అంతయుఁ గనుంగొని రావచ్చును.

భటునిఁగాంచి గోవిందబాబిట్లనెను. "నిన్నరాత్రి ఘోరం హత్య యేస్థలమున సంభవించెనో యెఱుంగుదువా"?... "చిత్తము. దయచేయుఁడ" ని యతఁడా స్థలముఁ జూపించెను. మేము సమీపించి చూడగా, నలుగడల, నాపచణము, నెదురుగ ప్రవేశద్వారము, దానినుండి యింటి పర్యంతమొక మార్గము నుండెను. ఇంటిగోడపై నొకబల్ల కొట్టబడియుండెను. ఆబల్లపై "నిల్లద్దెకీయఁబడు" నని హిందీ భాషను వ్రాయఁబడి యుండెను. రాత్రి వర్షము కురిసి యుండుటచే, నామార్గమున, పాద చిహ్నములు, బండి వచ్చినట్లు తెలుపుచుజేయు చక్రముల చిహ్నములు గానంబడుచుండెను.

గోవిందబాబు తోడనె గృహమునఁ బ్రవేశించు ననియు, మృతకళేబరముఁ గాంచుననియు నూహించితిని. ఆతఁడట్లు చేయుటకుమారు, మార్గమును విశేషముగ పరీక్షింప నారంభించెను. నలుగడలఁ బరికించి మెల్లగా మార్గము నుండి వెడలి, పచ్చికయున్నస్థలముపై నడువనారంభించెను.

గృహము సమీపమున నిలిచియుండిన రక్షకభటుఁడొకఁడు, వింతఁజూడవచ్చిన జన సమూహముఁ దోలుచుండెను. అంతమాత్రమున జన సమూహమా మార్గమును విడువలేదు. ఇంట నేమిచేయుచున్నారో యను తలంపునఁ, కుతూహలము గల వారై, తలలఁ బైకెత్తి యెల్లరు నని

...వ నేత్రములతో, నాయింటివైపుఁ జూచుచుండిరి. నేను సమీపించిన తోడనే, యారక్షకభటుఁడు సలాముచేసి, నస్సకొని నిలువఁబడెను.

ఇంతలో సూర్యమల్లుఁడు సమీపించి యిట్లు పలికెను. "మీరు వచ్చియుండుటఁబట్టి, కార్యభారమునుండి విముక్తుఁడ నగుచున్నాను. తమకు సమస్తము విశదమగునట్లు సర్వము యథారీతిగ నేయుంచితిని."

గోవిందబాబు, సూర్యమల్లునకు ...ఁజూపి యిట్లనెను. "జనసమూహామీ మార్గమును ...కుండ పూర్వస్థలమును మీరు బాగుగఁ బరికించియుంటిరా" ?

సూర్యమల్లుఁడు ప్రమాణపడి పలుకఁజాలక, శూన్యదృష్టిని నలుగడలఁ బరికించుచు మెల్లగ "లోపల కేగ గుత్తూహాలముఁగలవాఁడనై యుండుటఁబట్టి యీమార్గముఁ బరిశోధింపఁజాలకుంటిని. కానుస్టేబులు ... నిలువఁబడి యుండెను. ...మార్గము బాగుగఁ జూచియుండవచ్చును."

గోవిం—మిక్కిలి సామర్థ్యముఁగల మీరిరువురు నేమఱి యుండరని తలంచెదను.

సూర్య—అవును. మేమిరువుర మీ కార్యము నందు నిమగ్నులమై యుండుటఁబట్టి యేమఱియుండము.

గోవిం—మీ రిరువురు బండిపై నీమార్గమునకు వచ్చి యుందురా ?

సూర్య—లేదు లేదు.

గోవిం—అట్లయిన నమ్ముదము. లోనికేగుదము.

మేమిద్దరము గృహమునఁ బ్రవేశించితిమి. ఆగృహ మనేక దినములనుండి నిర్జనమై యుండుటఁబట్టి ధూళి రెండు మూడంగుళముల యెత్తున మెండుగ నిండుకొని యుండెను. గృహమధ్యప్రదేశమ్మున మృత కళేబరము పడి యుండెను. నేను యుద్ధరంగమున భయంకర స్వరూపములఁ గల మృత దేహములఁ జూచియుంటిని. ఇట్టి మృత కళేబర వికట వదన మండలముఁ జూచియుండను. చచ్చిపడియున్న యీతఁడు మిక్కిలి పాపాత్ముఁడనియు, మృత్యు సమయమున భయోద్రేకమున పీడితుఁడై యుండెననియు బోధమగుచుండెను. ఈ మృత కళేబరముఁ జూచినయంత నారక్త నాళములయందు రక్తము విశేషముగఁ బ్రవహించుచుండెను. నేను గోవింద బాబుఁజూడ, నతఁడు స్థిరచిత్తమున మృత కళేబరమును నిదానించి పరీక్షించి చూచుచుండెను. నేనప్పుడెట్లుండవలెనో యట్లుంటిని. ఏమైయుండునో యను సందేహము మాత్రము నాహృదయమున నంకురించి వ్యాపించుచుండెను.

గోవిందబాబంత, మృత కళేబరమును సమీపించి పరిశోధించుచుండెను. వారలఁగాంచి, తీవ్రదృష్టి నిగిడించుచు “ మీరెట్టి ఘోరకార్యమునందైన, నెట్టి చిహ్నములనైనఁ దొలుతఁ జూచియుండరు గదా? ప్రతి ఘోరకార్య మీ విధముననే, తొలుదొల్త దుర్భేద్యమై, క్రమక్రమముగ విశదమగుచుండును. ఆయంశమటులుండ, నీమృత కళేబరమున నెట్టి యాయుధ చిహ్నమైనఁ గనుపట్టుచున్నదా ? అటుపైని, గృహమంతయు రక్తమయమై యుండుటయుఁ జూచియున్నారు గదా ? ” అని పలికెను.

అంత వారిరువురు గోవిందబాబుఁ గాంచి, యేమియు నిర్ణయింపజాలని వారలై “ మేము పరిశీలించుటయందెట్టి లోపముండదు. శరీరమున, నేభాగముననైన, నాయుధ ఘాత చిహ్నములు గన్పట్టవు.” అని మాఱుపలికిరి.

గోవిం—అట్లయిన నీ రక్తము మఱియొకనిదై యుండవలెను. అతఁడే యీ ఘోరకార్యమునకుఁ గారణభూతుఁడై యుండునని యూహించుచున్నాను.

రామసి—అది యెవ్వరిదై యుండును ?

గోవిం—దాని విధానమూహించినఁ దెలియనగును. సమయముఁబట్టి యసంభవ కార్యములు సంభవములగుచుండును. మీరు బొంబాయి నగరమున సంభవించిన పేస్టనజీ తోరావజీల హత్యలఁగూర్చి యెఱింగియుందురా ?

రామసి— నే నెఱుంగను.

గోవిం—పరిశింపవలసిన యవసరమున్నది. కైయుంచుటను పవలెను. సంసారమున నూతనాంశములున్నట్లు గా జరుగుచున్న కార్యములు జరుగుచున్నవి. ఎప్పటి కప్పటయుం గ్రొత్తయుం గన్పట్టును. అని యిట్లు పలుకుచు గోవిందబాబు, మృత కళేబరమున, నాపాద మస్తకమును నట్టి చిహ్నములం జూపట్టునేమో యను నాసతోం దిలకించుచుండెను. అనంతర మించుక తల వంచుచు, నిట్టూర్పు విడచి, లేచి "యీయుధమూలమున మృత్యువు ప్రాప్తించ లేదు. రక్తమీతనిది కాదు. మఱియు గాయములున్నయున్నవి. అందుచే రూపాయలకై యీతని చంపియుండరు. ఇతరాంశములు చర్చనీయములు. ఇంక నీమృతకళేబరముం గైకొని పోవచ్చును." అని వలికెను.

అనంతర మామృత కళేబరముం గైకొని పోవుటకు నేర్పాటులు జరిగెను. శవవాహకులు కళేబరముం బైకెత్తుచుండ బట్టనుండి, బంగారుపుగనున్న కర్ణభూషణము (Ear-Ring) టక్కుమని నేలఁ బడెను. రామసింహుండు శీఘ్రగమనమున సమీపించి, యాభూషణముం గైకొని వచ్చి, "యీ మణిభూషణము నలంకరించుకొనం దగినవారు స్త్రీలు గదా? అందుచే నీస్థలమునకొక వనితయు వచ్చియుండవలెను." అని పలికెను.

గోవిందబాం కర్తృభూషణమునం దుపయోగించి జూచితిని. శోధించుచు——కష్టటిక్ రహస్యమంతయుం దెలియనచ్చును. “ మీరా——ఈ సైనాధ కార్య రహస్య నిజతత్వమాతరాత్మకముం దా౯ మన్నసానిని.

గోవిందబాబీకథకునిగ బాబుగారికుపురు వ్యాప్రత్యుత్తరము నీయఁజాలని యాతనిని గూచుచు నిన్నకుండిరి. అంత గోవిందబాబు వారిని జూచి, తపాలాఫీసున కేరినైన, నీ యుత్తరములఁగూర్చి యెఱుగఁగ బాధియున్నారా ” అని ప్రశ్నించెను. ఆప్రశ్నకు సూర్యమల్లుండు “మేము వానింగూర్చి యేమఱి యుండలేదు. వచ్చిన యాతని సేవకుండు తపాలాఫీసున కుత్తరములకై పోగినట్లు పోస్టు బాటోగ్రిఫు సేవకుని మూలమున, నీగృహమున నందు నివసించుచున్నట్లు తెలిసికొని యాతనికుత్తరముల నిచ్చినట్లు మాకు తెలిసినది. ఆపోస్టు బాటోగ్రిఫుకై మేము నక్షమానము పంపించి యున్నాము.” అని ప్రత్యుత్తరమిచ్చెను.

గోవిం——అట్లయిన సరియే. ఇతని జేబులోనున్న యుత్తరములు “నాశిక” నుండి వచ్చినట్లు తెలియుచున్నది. నాశికాపురమునకు తంతీవార్త నంపియున్నారా ?

సూర్య——ఆహా ! పంపియున్నాము. ప్రత్యుత్తరము రాలేదు.

గోవిం——మీరు పంపియున్న తంతీవార్త వినుటకుఁ

గుతూహలమును గలిగియున్నాను.

సూర్య—ఈ ఘోరకార్యమును దెలుపుటకుఁ బంపియుంటిని

గోవిం—కేవలమింతయేనా ?

సూర్య—ఇంకను శేషమున్నది.

అట్టి తరుణమున రామసింహుఁడు పశ్చిమదిక్కునఁ గల గోడవైపుఁ జూపుచుఁ "జూడుఁడు. నూతనము." అని హెచ్చరించెను.

నేత్రపూరమా దిక్కునఁ గలయఁ జూచునప్పటికి నచ్చట పెద్ద పెద్ద యక్షరములతో నేమియో వ్రాయఁబడి యుండెను. సమీపమునకేగి చూడఁగా, రక్తముతో, విస్పష్టముగ నిట్లు వ్రాయఁబడెను.

"షాజా"

రామసింహుఁడుత్సాహమునఁ "జూచితిరా! రక్తాక్షరముల నిట్లు వ్రాయు సమయమున, ముద్ద ముద్దలుగ రక్తము పడియుండెను. ఇతఁడాత్మహత్యఁ జేసుకొని యుండఁడు. ఇతనిఁ జంపిన యాతఁడు రాత్రికాలమున వ్రాసిపోయెను.

సూర్య—సమంజసముగానే యున్నది. దీనిఁ జూచిన యనంతరము నీకుదయించిన భావమేదో తెలియఁజేయుము.

రామ—ఈ ఘోరకార్యమునందొక స్త్రీ సహితము కలసి యున్నట్లూహించెదను. అనంతరము తెలియనగును. ఆ స్త్రీ నామధేయము, "షాజాదీ" అని తెలియుచు

న్నది. రక్తమున, నియ్యది వ్రాసినయాతఁడు కొందఱిచే వెడలియుండును.

గోవిందబాబింత పర్యంతము మౌనమున నుండి "ఇంత పర్యంతము నేనీగృహము విశేషముగఁ బరీక్షింపకుంటిని. మీ కెట్టియాతంకము లేకయున్న నేఁజూడఁగలను." అని పలికెను.

అనంతరము వారిరువురు నేక వాక్యమున "అవశ్యము చూడవలెను." అని వచించిరి. వెంటనే, గోవిందబాబు జేబులోనున్న కొలతకుఁ బనికివచ్చు టేపుఁ బయికిఁదీసి, యింటిగోడలఁ గొలువ నారంభించెను. ఇంటి నలుగడల విశేషముగఁ జూడ నారంభించెను. కావలసిన యంశములఁ గాగితముపై వ్రాసుకొనెను. అనంతరము తన జేబునందున్న దర్పణ రూపముననున్న "సూక్ష్మదర్శిని" యను నొక దానిని గైకొని, యచ్చటచ్చటఁగల రక్తచిహ్నములఁ జూచుచుండెను మేమెల్లర మాతని చేష్టితములఁ జూచుచుంటిమి. పిమ్మట గోవిందబాబు, మమ్ముఁ గాంచి "చేయవలసిన కార్యము ముగిసినది. మనము పోవచ్చు" నని పలికెను.

సూర్య—మీరు నిశ్చయించిన దేమి ?

గోవిం— మీ యభిప్రాయముతో నేకీభవింపఁ జాలను. మీ రెంతవఱకుఁ బ్రయత్నింప నిశ్చయించితిరో, యయ్యది మీ యభిప్రాయమూలమునఁ దెలియఁజేసిన యనంతరము,

భటుఁడు—నేఁజూచినదంతయు నివేదింపగలను. రెండు గంటల సమయమునకు యథాప్రకారముగ, నేనచటి కేగి యుంటిని. నాతో నింకొక రక్షకభటుఁడు సహితము వచ్చి యుండెను. అతఁడింకొక వీధికి, కొంతకాలమునకుఁ బోయి యుండెను. నేను సిటీమహాలు వీధికిఁ బోయి యుంటిని. గాఢాంధకారము నలుగడల వ్యాపించియుండెను. మార్గము నఁగల దీపముల కాంతియు నా గాఢాంధకారమున నణంగి యుండెను. మార్గమించుకంతయు గోచరింపకుండెను. నిర్మా నుష్యమైయుండెను. చీమ చిటుక్కుమనిన, లోకమంతయు మేలుకొనునంతటి నిశ్శబ్దముగ నుండెను. ఒంటి గంటకు బూర్వము విశేషముగ వర్షము కురిసియుండుటఁబట్టి, మార్గ మంతయుఁ బంకమయమై యుండెను. నేను మెల్లమెల్లగాఁ బోవుచుండు సమయమున హఠాత్తుగ నాదృష్టి, యొకయిం టఁ బ్రజ్వలించుచున్న దీపముపైఁ బడెను. ఆయిల్లింతకు బూర్వము నిర్జనమైయుండుట నెఱుఁగుదును. ఆయింట నిం తకుఁ బూర్వము ముప్పురు నలువురు చచ్చియుండుటఁ బట్టి చాలకాలమునుండి నేటివరకు నిర్జనమైయున్నది. ఆయింట భూతములు సహితము గలవను వదంతియుఁ గలదు. అట్టి యీ గృహమున దీపముండఁ గారణమేమైయుండునో యను సందేహమున, నేనచటికేగితిని, గాని............

గోవిం—భయకారణమున నీవు లోని కేగియుండవేల

తలంచెద.

రక్షకభటుఁడాశ్చర్యమున, గోవిందబాబుఁ జూచుచుం డెను.

గోవిందబాబు మందహాసముఁజేయుచు, "భయము లేదు నేనచట లేను."

భటు—బాబూ! మీరనినట్లు భయముఁ జెందితిని. నిశ్చయము. నేను మనుష్యమాత్రునకెంతమాత్రము భీతి లను. భూతమనిన జంకెదను. అందుచే నాతోడివాని పెచ్చుట మంచిదని యెంచితిని. వెంటనే నేనచటనుండి నుగిడిపోయి నాతోడి రక్షకభటునికై మార్గముపైఁబడితి.

గోవిం—అట్టి సమయమున మార్గమున నెవనినైనఁజూచి యుందువా?

భటు—మార్గమున నెట్టివాఁడు నాకంటఁబడకుండెను.

గోవిం—అనంతరము నీవు తిరుగ నాస్థలమునకు వచ్చి యుందువు.

భటు—అవును బాబు. పోకఁదప్పునా? సర్కారుతోఁ బనిగదా? అపుడుమాత్రో నించుక ధైర్యముఁ దెచ్చుకొంటిని. ఆయింటి కవాటమును సమీపించి, చేతితోఁ దట్టునప్పటికి, దలుపు తెఱవఁబడియే యుండెను. గవాక్షము నకు సమీపముగ దీపముండుటఁగాంచితిని. పిమ్మట నేనా క్షేత్రముఁబ్రవేశించి నలుగడలఁ బరికించి చూడగా,......

ప్రతిభ

ప్రథమ ఖండము.

సప్తమ పరిచ్ఛేదము.

మేమిరువురముత్సుకతతో, రాఁబోవువానికై నిరీక్షించుచుంటిమి. నిశ్చయముగఁ జంపిన మహానుభావుఁడే వచ్చియుండునని భావించితిని. వచ్చిన వాఁడాతఁడు గాకుండెను. ఇంతయేల ? పురుష విగ్రహమైనఁగాకుండెను. మిక్కిలి ముదుసలియగు నొక స్త్రీ—యతి కష్టమున మెల్లగ గృహమ్మునఁ బ్రవేశించెను. నేనాశ్చర్యమున, గోవిందబాబు ముఖమును నిరీక్షించుచుంటిని. గోవిందబాబు మాత్రము స్థిరదృష్టితో, నావృద్ధురాలినిఁ జూచుచుండుటయుఁ గాంచితిని.

తన కర్ణభూషణములు నావృద్ధకొసంగి, "యివ్వియిక నీసొమ్ములై యుండునని యిప్పటికే కేటాయించితిని" యని పలికితిని.

అధిక సంతోషమున, నావృద్ధ, యాకర్ణభూషణముల గైకొని, మాటిమాటికి ధన్యవాదముఁజేయుచు, మెల్లమెల్లగ గృహమునుండి యీవలకు వచ్చెను. గోవిందబాబు సత్వరగతిని లేచి నిలువఁబడెను. అతఁడా వృద్ధ ననుసరించునని యూహించితిని. కాని యాతఁడట్లొనర్పక, గవాక్షమునుండి చూచుచు నిలువఁబడెను. నేను గవాక్షమాతని సమీపమున నిలచి చూచుచుంటిని. వృద్ధ యతికష్టముపై, మెల్లమెల్లగ మార్గమునంబడి పోవుచుండుటఁ గాంచితిని. గోవిందబాబామె వైఖరిని, నిదానించుచుండెను. వృద్ధ, దృష్టిపథమునుండి తప్పిపోవుటఁబట్టి, కుర్చీపైఁ గూర్చుండెను. ఆతఁడేమియుఁ బలుకకుండుటఁగని నేనేమి గ్రహించినారని ప్రశ్నించితిని. గోవిందబాబు నన్నుఁగాంచి "ఆతఁడే, యీవిధముగ వచ్చియుండవలెను. లేక వాని సంబంధీకులగు స్త్రీయైయుండవచ్చును." అని పలికెను.

నేను—వాఁడే యైన నేల విడిచిపెట్టవలెను ?

గోవిం—సందేహమున్నది. బాగుగ వినుఁడు. ఒకప్పు డాతఁడే, యీవిధముగ వేషముఁదాల్చి వచ్చిన, నాతనిఁ బరిశంకింపఁదగినదే. అట్టి యనుమానమున, మనము తర్వాత వెళ్లినపుడు, నిశ్చయముగ నామె వృద్ధయైనచో, మనకార్య

లగు రహస్యపరిశోధకుల కశక్యమైన కార్యమును వీరిమూల మున నెఱవేర్చుకొనఁ జాలుదును.

నేను—వీరిని యీ ఘోరకార్యమునఁ నియోగించితిరా యేమి ?

గోవిం—అవును.

నేను—ఎందుకొఱకు ?

గోవిం—పిదప తెలియఁజాలుదురు. నేను దేనినిఁ గోరు దునో, వీరివలన నెఱవేరును.

ఇఁక తర్కించి యడుగుట మంచిది కాదని యూహించి పలుకకుంటిని. గవాక్షమునుండి మార్గముఁ బరికించుచుంటిని. అంత సత్వరముగ సూర్యమల్లుఁడు మాగృహ సమీపమున కుత్ఫుల్లవదనుఁడై వచ్చుచుండుటఁగాంచి గోవిందబాబునకుఁ దెలియజేసితిని. గోవిందబాబు లేచి వానిఁగాంచి, ననుఁ జూచి యిట్లనెను. "అవును. ఇపుఁడీతనిమూలమున విశేషాంశముల వినఁజాలుదుము."

నేను—ఎట్టి విశేషములను ?

గోవిం—ఇప్పుడే వినఁగలరు.

అంతలో సూర్యమల్లుఁడు సమీపించి చిఱునగవున "గోవిందబాబూ ! హంతకుని యింత త్వరలో పట్టజాలినందుల కు మీరు నన్ను ప్రశంసింపవలయును. ఒక విధమునఁ గాదనేక విధములఁ బ్రశంసింప వలసియుండును."

మాయింట నొక భాగముస్తైకీయ వలసి వచ్చినది. నిన్న నొక మహారాష్ట్రుడు చంపఁబడినట్లు విని, చూడఁబోయి యుంటిని. బాలకృష్ణ లక్ష్మణరావను నతఁడే చంపఁబడి నట్లు తెలుసుకొంటిని. ఇతఁడు నిరక్ష్యముగ విశేషధనము వెచ్చించువాఁడగుటచేఁ దగిన వాఁడను నభిప్రాయము నా కుండెను. శంకరరామ్ పాండురాఘను నాతఁడీతనితోఁ గలసి యుండెడివాఁడు. వారిరువురుఁ బ్రతిదినము త్రాగుట యందలవడినవారు. మఱియు......... అని చెప్పఁబోవుచు మఱి యేమియుఁ బలుకఁ జాలకుండెను. నేనామెతో “ఎంతమాత్రము దాచిన లాభము లేదు. ఉన్నది యున్నట్లు తెలియఁజేయుము” ని పలుకఁగా, ముసలి, “వారిరువురు నొకనాటి రాత్రికాలమునఁ నాకుమారియెడ, నతిచరింప నుద్యమించిరి. వారి యభిప్రాయమును గ్రహించి, నా కూతురధికముగ దుఃఖించెను. నా కుమారుఁడు గోకులప్రసాదు వీరి దురభిప్రాయముఁ నెఱింగి వారిరువుర నింటినుండి తొలఁగింప నుద్యమించెను. నాకుమారుఁడుఁ దనదుశ్చారిత్రమంతయుఁ దెలిసెనను నభిప్రాయముననో, లేక మఱి యేమి కారణముననో, వారిరువురు నొకనాటిరాత్రి యెనిమిది గంటల వేళను, రెయిల్వే స్టేషనునకుఁ బయలు వెడలి పోయిరి. వారు తొలఁగిపోవుటకు మేము మిక్కిలి సంతసించితిమి. కారణమేమైయుండునో గాని, తిరుగ వారిలో

బెదరించి యావలకుఁ దిరుగ ద్రోసివైచెను." అని పలికెను. మరల నే నామెఁ గాంచి "నీకుమారుఁ డెన్ని గంటల కింటికి వచ్చియుండు" నని యడిగితిని. ఆవృద్ధ "రెండు గంటలు గతించినపిమ్మట వచ్చియుండు" నని పలికెను. "ఇంత పర్యంత మేస్థలమున కేగి యుండునో చెప్పఁగలవా ?" అని నే బ్రశ్నించితిని. "చెప్పనేకేమి ? గోకులదాసు వచ్చు పర్యంతము మేలుకొనియుంటిమి. అతఁడు వచ్చుచుండగా, నొకనిమిషములోన, నధికారినుండి వర్తమానము వచ్చుటచే, రెయిల్వేస్టేషనునకుఁ దిరుగఁ బోవలసి వచ్చెన"ని యామె ప్రత్యుత్తరమిచ్చెను. అనంతరము నేను వృద్ధురాలు నిశ్చయమును వచించెనని యూహించియుఁ దిరుగ "బాలకృష్ణుఁడు నీకుమారునితో నేమైనఁ బలికియుండెనా" యని ప్రశ్నించితిని. అందుకామె "నాకుమారునకు భీతిల్లి యాతఁడు పలాయనుఁడై మార్గమున వచ్చుచుండిన యొక్క బండిపైఁ గూర్చుండి యెచ్చటికో యేగినట్లు నేనెఱిఁగితిని.

"అట్లయియుండున"ని యూహించి నే తెంచితిని. అనంతరము రెయిల్వేస్టేషనునకుఁ బోయి, గోకులప్రసాదుఁ గూర్చి జిజ్ఞాసఁ జేసితిని. ఇంతకన్న యధికమగు ప్రమాణ మేమియు నను. గోకులదాసు కొట్టియుండును. అతఁడు కొంత కాలమునకుఁ జచ్చిపోయియుండును. అనంతరము గోకులదాసు మృతకళేబరమును గొంపోయి యాయింటఁ బడవైచి,

సత్యమును గ్రహించితివా?

రామ—నిజమో యబద్ధమో, యెఱుంగుటకేమియు లేదు. ముసాఫరుఖానాలో, స్వచక్షువులతో, మృతకళేబరమును జూచివచ్చితిని.

గోవిం—మంచిది. మఱియొకమారంతయు వినవలసి యుండును.

రామ—పోస్టుప్యూను మూలమున, వాని నివాసస్థలముం దెలుసుకొని, గోకుల ప్రసాదుని యింటికేగితిని. వాని యింటి సమీపమునం గల దుకాణమునద్ద, వానియింట నద్దెకున్న యామహారాష్ట్రులిరువురు మఱియొక తావునకుం బోయినట్లు వినియుంటిని. వెంటనే స్టేషనునకుం బోయి తెలుసుకొనగా, నిరువురు మహారాష్ట్రులెనిమిది గంటలపైని, స్టేషనునకు వచ్చినట్లు తెలిసినది. మఱియు నొకనివలన వారిరువురిలో నొకండచ్చటనుండి వెడలిపోయినట్లు వింటిని. పూనా శకటము వచ్చిన సమయమైనప్పటికి వెడలిన యతండు తిరుగ రాకుండెనట, అందుచే, నతనికై నిరీక్షించుచున్న రెండవవాడు, కొంతవఱకు వేచియుండి, యనంతరము, ముసాఫరుఖానాకుంబోయి యుండెనట.

సూర్య—తరువాత.

రామ—తరువాత నేనీయుదంతముం దెలుసుకొని, వెంటనే ముసాఫరుఖానాకుం బోయియుంటిని. నిశ్చయముగ

మెడ నుపయోగించుటకు వెచ్చి యుండును. విధివశమున నొకదానికొకటి జరిగియుండును.

సూర్య—ఈ ఘోరకార్య రహస్యమును సర్వ మెఱింగి యుందురా ?

గోవిం—నిరాఘాటముగా నిస్సందేహముగా. కేవలము తెలుసుకొనుటలో నే మున్నది. వాని నామము సహితము తెలియఁజేయగలను.

రామ—ఎఱింగిన పిమ్మట మమ్ము సందేహమున నుంచ నేల ?

గోవిం—నాను మెఱింగినంత మాత్రమున లాభ మేమి ? వానిఁబట్టుకొనవలెఁ గదా ? నేనిప్పు డెట్టి విషయములఁ జెప్పఁజాలినను వానిఁబట్టుటలోఁ గష్టమున్నది గదా ? ఆతఁడు నాకు లభించునప్పుడు గదా, వాని నామముఁ దెలియఁ జేయఁ దగియుండును.

నేను—ఈపై నిట్టిఘోరకార్యములఁ జేయఁ బూను కొనునా ?

సూర్య—డాక్టరుగారి ప్రశ్నము సమంజసముగ నున్నది.

గోవిం—అందుఁగూర్చి యిపుడు విచారింపఁబని లేదు. ఆతఁడెట్టి కార్యముల నీపైఁ జేయఁడు. నేను వానిఁబట్టుకొను నుద్యమములో నున్నాను. శీఘ్రముగఁ గార్యము సఫలమగును. అప్పుడు సర్వము విశదమగును. ఇప్పుడు నను

ప్రతిభ

ప్రథమ ఖండము.

దశమ పరిచ్ఛేదము.

వారిరువురు లేచి నిలచియుండ, మేమిరువురము నితరాంశములఁగూర్చి ప్రసంగించుచుంటిమి. అంత హఠాత్తుగా, గూఢచారుఁడగు నన్నియా యేతెంచెను. గోవిందబాబా తనిఁజూచి, మాముప్వురవెనఁగాంచి "సావధానముగ నుండుడు. మీరిపుడొక నూతనాంశము వినఁగల"రని హెచ్చరించి పలికెను. పోలీసువారిరువురుఁ గూర్చుండిరి. గోవిందబాబు నన్నియాను గాంచి "నన్నియా! విశేషములేమి?" అని ప్రశ్నించెను.

అనంతరము గోవిందబాబు నను గాంచి "మీరుసహితము రావలసియున్నది. తిరుగ మనము శీఘ్రముగనే రావచ్చును." అని పలికెను. పోలీసునాఁ డిరువురుఁ ద్ర్యంబకరావును విడువక పట్టుకొనియే యున్నారు. త్ర్యంబకరావు చిఱునగవున "మీరు భీతిలవలదు. పాఱిపోవు వాఁడను గాను. శృంఖలములుండ మీరు పట్టుకొననేల? విడువుడు" అని పలికెను.

గోవిం——విడచిన భయమేమియు లేదు. విడువ వచ్చును గాని............

అనంతరము త్ర్యంబకరావు తెచ్చిన బండిపై, నిరువురుఁ గూర్చుండిరి. సూర్యుఁడస్తమించుచు మెల్లగఁ బాదచారియై బండి ననుసరించి వెడలుచుండెను. నేను, గోవిందబాబు, మఱియొక శకటము రాఁబంపి దానిపై బయలు వెడలితిమి. పోలీసు స్టేషనుకేగి, త్ర్యంబకరావుతో, సూపరెండెంటు వారియొద్దకుఁ బోయితిమి. రామసుందరుని వలన, సమస్తము గ్రహించి త్ర్యంబకరావుఁజూచి సూపరెండెంటిట్లనెను. "నీవు చెప్పదలఁచుకొను విషయములున్నవా? ఈహత్యలఁ జేసిన వాఁడవు నీవేనా?

త్ర్యంబకరావేమియో చెప్పఁబోవుచుండ, సూపరిండెంటు దొరగారాతనితో "నీకుఁదగిన సావధానమొసఁగి, నీవు చెప్పఁబోవునది వినుట యుచితము. నీవాఙ్మూలము వ్రాసు

కార్యమున కంగీకరించుటంబట్టియు నేను నిశ్చయముగ స్వర్గ సౌఖ్యమనుభవించుచున్నాను. మీరు నాశరీరము బంధించి నను నాయాత్మను బంధింపంజాలరు గదా ? ఈచరిత్ర యంతయుం జెప్పుటకంటె వ్రాయుటయే సమంజసమని నాకు దోచుచున్నది. మీకు నాయందు విశ్వాసమున్నం గాగితముం గలము నొకమారొసంగుడు. సమస్తము వ్రాసి యొసంగంగలను, వచ్చిన యీ పాపాత్ములిద్దరు నన్ను నశింపంజేసి తాము సహితము నశించిరి. అందుచే వారికిందగినట్లు నేను ప్రతిహింసకుం బూనుకొన వలసి వచ్చినది. అది సారాంశము.

సూప—సమస్తాంశముల విచారణ సమయమునం జెప్ప వలసి యుండును.

త్ర్యంబ—విచారణ పర్యంతము వాంఛించిన లాభము లేదు.

సూపరింటెండెంటు దొరవారాతని ముఖమండలముం జూచుచుండెను.

త్ర్యంబ—మీరేవిధముగనైన భయముపడనక్కఱలేదు. ఆత్మహత్యంజేసుకొందునని మీరూహింప వలదు. నేనేరోగముచేం బీడింపంబడుచుంటినో, దానిచే శీఘ్రముగనే చని పోవంగలను. కేవలము ప్రతిహింసను సాధింపవలయునను తలంపుతో నింతపర్యంతము జీవించి యున్నాను. నాకోరిక

దైవానుకూలమున నెఱవేరినది.

సూపరెంటెండెంటు దొరగారు మమ్మెల్లఱఁజూచెను.

గోవిం—మీరు డాక్టరుగారు. రోగిని బరీక్షించినఁ ద ప్పేమున్నా ?

సూప—తప్పేమియు లేదు. నిశ్చయముగ నట్లొనర్పుట కుంచితము.

అనంతరము నేను, సూపరెంటెండెంటు దొరవారి కోరికపై నేనారోగిని బాగుగఁ బరీక్షించి "ఈతఁడు రక్తపిత్తరోగముపై క్షయరోగముచే సహితము పీడింపఁబడుచున్నాఁడు. హఠాత్తుగ నే కారణముచేనైన, హృదయము దోఁకించు నపుడు, వెంటనే మృత్యువు సంభవించుట సహజమ" ని పలికెను. అంత దొరగారు త్ర్యంబకరావుఁజూచి "నీవు కోరినట్లు కారాగృహముఁ గలము నిప్పింపగలము. సమస్తము మాకుఁ దెలియుట యవసరము" అని వచించిరి. రామసింహునిఁగాంచి "ఈతని మేజస్ట్రేటువారి యొద్దకుఁ దీసుకొని పోయి, ప్రమాణ పత్రమును వీనిచే వ్రాయింపుము. అనంతర మితనికిఁ గాగితముఁ గలము నొసంగుము." అనియాజ్ఞాపించి మమ్ము గాంచి "రేపు మీరు పదునొకండు గంటలకు రావలసియుండును" అని పలికిరి. అనంతరము మేమెల్లఱముఁ బైకివచ్చితిమి. గోవిందబాబు త్ర్యంబకరావుతో "నొక యంశము మాత్రము నీనుండి వినగోరుచున్నాను." అని పలికెను.

త్ర్యంబ—ప్రశ్నింపుడు.

గోవిం—కర్ణభూషణముఁ గైకొన వచ్చినవారెవరు ?

త్ర్యంబ—సందేహమేల ? నేనే. శైశవమునుండియు నిట్టి వేసములందుం దాఁగియుండిన వాఁడను. ప్రతిహింసను సాధించుటకుఁ బూనుకొని యమిత కష్టములకు లోనైతిని. నేర్పుగల మీవంటివారి కనులఁగప్పి నేనింతటికార్యమొనర్చితినని యూహించి సంతసించుచున్నాను.

గోవిం—సంతసించితిని. నీసామర్థ్యము పొగడఁదగినది. నీవే మగవాఁడవు.

త్ర్యం-మీసామర్థ్యమునే తొలుత కొనియాడదగియున్నది.

ప్రతిభ

ప్రథమ ఖండము.

ఏకాదశ పరిచ్ఛేదము.

త్ర్యంబకరావును మేజస్ట్రేటువారి సన్నిధికిఁ గొంపోయిన నాటిరాత్రి నేను, గోవిందబాబు, విశేషముగఁ బ్రసంగించుచుంటిమి.

నేను—కార్యదీక్షయందు తమకుంగల యోరుపత్యద్భుతము. పూర్వము మీరు పలికిన పలుకులన్నియు నిశ్చయములని నాకుఁ దోచుచున్నవి.

గోవిం—ఈయంశమునందేమియుఁ గష్టము లేదు.

నేను—ఆశ్చర్యముగ నున్నదే. కఠినము లేదనుచు—

గోవిం—అవును. సాధారణ వివేచనా నైపుణ్యముననీకార్యమును సాధింపఁ గలిగితిని. ఇందాశ్చర్య మేమియు లేదు.

నేను—అవును. నిశ్చయమనియే చెప్పవలెను. మీరీ విధముగ నింతకుఁ బూర్వమే చెప్పియున్నారు.

గోవిం—చిన్న రహస్యమున్నది. సాధారణముగ నిట్టి కార్యములందు సాధారణులైన రహస్య పరిశోధకులు తమ కనులకుఁ గనఁబడుచున్న దానినే, యాధారముగఁ గైకొని కార్యక్రమమున కుపక్రమించుచుందురు. దానివలన లాభ ముండదు. ఎప్పుడైన, నిట్టి కార్యములయందు ప్రత్యక్షము గఁగనఁబడుచున్నదాని విడచి యప్రత్యక్షమును గ్రహింప బ్రయత్నింపవలెను. అయ్యది వివేకపాకమునఁగాని సాధింపఁబడదు. ఎటన, ప్రత్యక్షముగఁ గనఁబడుచున్న మేఘముఁ బట్టి, గర్జనముఁబట్టి యనుకూల వాయువుంబట్టి వర్షించునని సులభసాధ్యముగ నూహింప వచ్చును గాని, యట్లే కారణము పై వర్షించునో, యాకారణమును గ్రహింప సులభమగు నా? ప్రత్యక్షముగ నున్న పరిపక్వ ఫలముఁగాంచి, ఫలించెనని చెప్పవచ్చుఁగాని, యేకారణముపైఁ బరిపక్వావస్థకు వచ్చెనో గ్రహింప సులభమగునా?

నేను—నేను మీపలుకులఁగల వాస్తవిక భావార్థమును గ్రహింపఁజాలకుంటిని.

దాపు లేదని తొలుత నే జెప్పియుంటిఁగదా. నాగరికులు వసించు పట్టణములో నుండునట్టి యెక్కాబండివాఁడు, నాగరికులుపయోగించు పాదరక్షలఁ గలిగియుండు నని, పాదరక్ష చిహ్నములఁ బట్టియే గ్రహించితిని. కనుక యిరువురకు మాత్రమే తావుగల యెక్కాబండిలో నున్నవాఁడు చంపబడినప్పుడు, వానిఁ జంపునాఁడు బండివాఁడై యుండవలెను.

నేను—అది నిశ్చయమని యూహింపవచ్చును.

గోవిం—చంపినవాఁడు బండివాఁడగుటచేఁ, బోల్చుకొనుటకు వలనుపడును. అందుచే పురమునంగల యెక్కాబండ్లఁ బరిశోధింప నారంభించితిని.

నేను—ఆశ్చర్యము. ఆశ్చర్యము.

గోవిం—వినువారికి నాశ్చర్యముగ నేయుండును. బండివాని గ్రహింపఁ బ్రయత్నించుటలో, నింటఁగల పాదచిహ్నములు తోడైనవి. పేరు మార్చుకొనినను, మార్చుకొనకుండినను వేషము మాత్రము మాఱియుండవలెను. కాని యాతఁడు పేరు మార్చుకొనకుండెను. క్రమక్రమముగ గూఢచారుఁడగు నన్నియా వలన, నాతఁడు నిశ్చయమైన నామముతోనే, వేషము మార్చుకొని యున్నట్లు గ్రహించితిని. అనంతరము నా గూఢచారుని మూలముననే, బండి కావలసియున్నదను మిషచే, రప్పించితిని.

నేను—వేషమాత్రముననే బండివాఁడై యున్నప్పుడు,

ప్రతిభ

ద్వితీయ ఖండము.

ప్రథమ పరిచ్ఛేదము.

—(త్ర్యంబకుని చారిత్రము)—

చంపినవాఁడెవ్వఁడు? చంపఁబడినవా రెవ్వరు? లోకము నన్నేల దూషింపవలెను? లోకమునకుఁగల దురభిప్రాయము నామూలమునఁ దొలంగుఁగాక. లోకము నన్ను "హంత" యని దూషించుచుండఁగా నేసహింపఁగలనా ? నాకు చిత్తశాంతి యుండునా ? అందుచే, నా జీవిత రహస్యము లోకమునకు వెల్లడిఁజేయ నిశ్చయించుకొని, వ్రాయనారంభించెదను. వినిమెదరు గాక. నా జననీ జనకులు శైశవ

కతనికొక కుమారిక జన్మించెను. తన కూతునకు చందన భాయి యను నామధేయమిడి, మిక్కిలి గారాబమునఁ బెంచుచు ముద్దు ముచ్చటలఁ బ్రోచుచుండెను. నాయందు చందనభాయికి ప్రేమ మెండుగనుండెను. నేను సహితము, నాప్రాణముకంటె హెచ్చుగ, ప్రేమమునఁ జందన భాయినిఁ జూచుచుండెడి వాఁడను.

ఆమెకుఁ బదునాఱేండ్లు వచ్చిన యనంతరము, గుణవంత రావు నాకిచ్చి, మహావైభవంబునఁ బెండ్లిఁజేసెను. నేను సౌఖ్యమను సముద్రముననే, యెల్లప్పుడీదులాడుచుండెడి వాఁడను. నాకుఁగల సౌఖ్యమీలోకమునకు లేదని గర్వించుచుంటిని. కాని రాఁబోవు నాదుర్దశ నెటు గ్రహింపఁ జాలుదును. నాప్రాణ ప్రియ యగు చందనభాయికి విషమ పరిణామము వచ్చునని కలనైన నెఱుంగకుంటిని.

ఇట్లుండ, బాలకృష్ణుని తండ్రి పరలోకమునకుఁబోయెను. పాపస్వరూపుఁడగు బాలకృష్ణుఁడు మాకధిపతి యయ్యెను. వీనితండ్రి మిక్కిలి యోగ్యుఁడగుటంబట్టి జనస్తుతికిఁబాత్రుఁడయ్యెను. కొలఁదికాలమునకీ దురాత్ముని యపకీర్తి నలుగడల వ్యాపించి, తండ్రి సత్కీర్తిని కలుషితముఁజేసెను. బాలకృష్ణుఁడు మిక్కిలి క్రూరుఁడనియు, దయా దాక్షిణ్యములు లేని కఠినచిత్తుఁడనియు, సంతతము విషయ లోలుఁడనియు, లోకము బాగుగ నెఱుంగును. ఆతఁడు, తన ప్రజల

వచ్చెను. నేను విచారమునకుఁ గారణమేమని ప్రశ్నించి నను నాతఁడేమియు లేదని మాత్రము ప్రత్యుత్తరమిచ్చెను.

తిరుగ బాలకృష్ణుఁడు పిలుచుచున్నాఁడని యొకఁడేతెంచెను. గుణవంతరావు [illegible] నిరాకరించెను. నేను తిరుగ నాతనిఁగూర్చి ప్రశ్నించితిని. నా ప్రశ్నకుఁ బ్రత్యుత్తరమొసంగుటకు మాఱు ప్రసంగించుచుండెను. నేను గ్రుచ్చి గ్రుచ్చి జిజ్ఞాసఁ జేసినను, నాతఁడు నన్నేమియు నడుగవలదని చెప్పెను.

ఈ పలుకులకు నేను మిక్కిలి నొచ్చుకొంటిని. గుణవంతరావునకు నాపై నధిక ప్రేమము గలదు. నాయందెట్టి రహస్యమాతనికి లేదు. కారణమేమియో గాని, యిప్పుడు విచారమనస్కుఁడై "నీకాప్రసంగముతోఁ బనిలేద" ని చెప్పెను. నేనాతని నైఖరిఁగనుంగొని, మాఱుపలుక సాహసించకుంటిని. బాలకృష్ణుని పిలుపునకు ననేక మిషలఁబెట్టి తప్పించుకొనఁ బ్రయత్నించెఁగాని కార్యము లేక పోయెను.

అనంతరమాతని ప్రధాన సేద్యగాఁడగు శంకరరామ్ పాంసు రాముఁడనువాఁడు మాయింటికి వచ్చి, గుణవంతరావుతో రహస్యముగఁ బ్రసంగించుచుండెను. ఏమి ప్రసంగించుచుండిరో యను కుతూహలము నడంపఁజాలక, రహస్యముగ వారి ప్రసంగమును వినుచుంటిని.

పాండు—అధిపతి యాజ్ఞ యెట్టిదో యెఱుంగకుంటివి.

ఆతఁడు కోపించిన, నీకు దిక్కెన్నదా? ఆతని స్నేహము గౌరవాస్పదమని యెఱుంగవా?

గుణవం—ఆతఁడు మాకధిపతి. మఱియుఁ దండ్రివంటి వాఁడు. ఆతఁడే దారుణముగనుఁ బూనుకొనిన మాకు దిక్కేమున్నది.

పాండు—ఈ పలుకులేమి. నీకు భాగ్యదశ చేకూరనుండ నేల విడచిపెట్టెదవు. నీపుత్రిక రాజ్ఞియగుటకన్న నీకేమి కావలెను.

గుణవం—ఇట్టి పలుకులుఁ మీరు పలుకరాదు. నేను వినరాదు. మీరు నాస్థితిలో నున్నట్లూహింపుడు. నా పుత్రిక వివాహితయై యుండ నిట్లు కోరవచ్చునా?

పాండు—వినకపోయిన నీకు సర్వనాశనము సంభవించును. నీపుత్రిక రాజ్ఞికానున్నప్పు డంగీకరింపక తప్పదు. చెలిమిచే, సాధ్యముగాకున్న బలిమిచే సాధింపనగును. నీ పుత్రికయు నిర్భాగ్యురాలుగ నుండును.

గుణవం—సంసారములో భగవంతుఁడు లేకుండునా? దిక్కులేనివారికి దైవమేదిక్కు. ఇది యాంగ్లేయ రాజ్యము.

పాండురాముఁడోహో యట్లనా యని యట్టహాసముఁ జేయుచు "వలదు సుమా. వినకుంటివి. ఈరాత్రి నీపుత్రిక బలాత్కారమున సాధింపఁబడును. ఎవఁడామెఁ గాపాడఁ

మని గద్గదస్వరమునఁ బలికెను.

నేను—చందనా! నీవనవసరముగ కాతర భావమునఁ జెందుచున్నావు. అదురాత్ము డు మనల నేమియుఁ జేయఁ జాలఁడు. నాకంఠమున బ్రాణముండ నీకేమిభయము?

చందన—మనకు దేవుఁడే దిక్కుగాక.

నేను—మనమెక్కయిన, రెయిల్వే స్టేషనున కేగితిమేని సురక్షితముగ నుండఁజాలుదుము.

చందన—ఉన్న ధైర్యమునిఁ మొక్క టి గదా? దైవము తోడ్పడుఁగాక. త్రోవను విధివశంబున దుర్దశ ప్రాప్తించు నను భయమున మీతో నొకమాట చెప్పఁదలంచుకొంటిని.

నేను—సందేహమేల? చెప్పుము.

చందన—నాశిరమునఁ గరమిడి ప్రమాణముఁ జేయుదు రేని చెప్పెద.

నేను—నిశ్చయముగ నీపలుకులఁగల ప్రత్యక్షరము జరుగునట్లు ప్రమాణముఁ జేసెదను. నీపలుకుల నాదరింపకుందునా?

చందనభాయి, తన కర్ణభూషణమును నాకరమునందిడి "ఈ కర్ణభూషణము నాకుఁబ్రీతిగ మీరు పరిగ్రహింపుఁడు. ఒకప్పుడు నన్ను మఱచిరేని, యీభూషణము నన్ను జ్ఞప్తికిఁ దెచ్చును."

నేను—నీవిట్లనవచ్చునా? నాకంఠమునఁ బ్రాణముండగా

మఱియు మన ప్రయత్నముల నెఱుంగవచ్చి యుండును.

నేను—మార్గమున వీరివలన మనకు హాని వచ్చునని యూహించుచున్నారా ?

గుణవం—చెప్పఁ జాలను. శీఘ్రముగఁ బోవుటయే మంచిది.

నేను—పాప కురాచారమునకు నిశ్చయించితేని, తిరుగ గృహమునుఁ జూడఁజాలరు. ఇది నిశ్చయము.

గుణవంతరావేమియుఁ బలుకకుండెను. నేను సహితము మాటలాడకయే, శీఘ్రముగఁ బోవుచుంటిని. స్త్రీలిరువురు మాతో సమముగఁ గష్టముపై వచ్చుచుండిరి. భార్య గుఱ్ఱముపై వచ్చుచుండెను. మామూటలన్నియు నాగుఱ్ఱముపై నున్నవి, గుఱ్ఱము మెల్లగ వచ్చుచుండెను.

* * * * * * *

ఇట్లు రాత్రి పదిరెండు గంటల పర్యంతము మార్గము నతిక్రమించుచుంటిమి. ఇప్పటికి మార్గమున నెట్టి హానియు లేకుండెను. వైరులనుండి రక్షింపఁబడితిమనియు, మఱిహాని యుండదనియు - నిశ్చయించుకొంటిమి. బడలికచే మెల్లగ నడచుచుంటిమి. క్రమ క్రమముగ దిక్తటముంఁ జీకటులు తొలఁగుచుండెను. వెన్నెల తలసూపుచుండెను. మా హృదయమున భయాంధకారము సహితము తొలంగెను. వెన్నెలయుఁ బరిస్ఫుటముగ నెల్లెడలఁ విరాజిల్లుచుండెను.

గుణవం—ఇక భయముండదని యెఱుంగుము.

నేను—ఆ దుర్మార్గులింత దూరము వచ్చి హానిచేయఁ గలరా ?

అత్త—దైవముండ భీతిలనక్కఱ లేదు.

ఈపలుకుల విని గుల్మముపై మెల్లగవచ్చుచున్న నాభార్య నన్నుఁగాంచి "ఇప్పటికైన హాని తొలంగెననియనుకొనరాదు. మనమేమఱి యుండరా" దని యనెను. నే నామె భావము నెఱింగియు నేమియుఁ బలుకఁ జాలకుంటిని. ఎల్లరము నిశ్శబ్దముగ, దైవముపై భారముని డి నడచుచుంటిమి.

ప్రతిభ

ద్వితీయఖండము.

తృతీయ పరిచ్ఛేదము.

దైవము నాపైఁ గృపగలిగి యున్నవాఁడను ధైర్యముఁ గ్రమక్రమముగ శీఘ్రగమనమున, వెన్నెల త్రోవఁ జూపుచుండ, మార్గము నతిక్రమించుచుంటిమి. నాభార్య ప్రతిక్షణము గాని తప్పదను ననుమానముతో నలుగడలఁ గలయ జూచుచుఁ, జీమ చిటుక్కుమన బరికించుచు దేహమునిండఁ గనులఁబెట్టుకొని మెల్లగ గుఱ్ఱముపై వచ్చుచుండెను. గుంపు గుంపులుగనుండు డొంకలఁ జూచినను, త్రోవఁగల మెట్టలఁ గాంచినను నిరుచాయల దట్టముగ వ్యాపించియున్న

అనంతరము తెలివి యించుక చేకూరునప్పటికి, నాశికా పురమునఁగల ధర్మౌషధాలయమునఁ బడి యుంటిని. కృషీవళులు మార్గమధ్యమున దొంగలచేఁగొట్టఁబడినట్లు సర్వము గోలుపోయినట్లు పోలీసువారికెఱింగించి, యౌషధాలయమున నన్నుంచిరని వినియుంటిని.

పిమ్మట పోలీసువారు ప్రయత్నించిరి గాని కార్యము లేకపోయెను. నాభార్యఁగూర్చి యేమియుఁ దెలియకుంటిని. బాలకృష్ణుని దారుణకార్యముఁగాని, నాభార్యఁగూర్చి కాని నే నేఱికిఁ దెలియజేయకుంటిని. ఒక మాసముపర్యంతమౌషధాలయమున నుంటిని. దినదినము నారోగ్యముఁ జెంది యౌషధాలయమునుండి విముక్తుండనైతిని. బాల కృష్ణుని, పాండురామునిఁబట్టి వధించుటయే కర్తవ్యమని యూహించి ప్రతిహింసకుఁ బ్రతిజ్ఞఁగైకొంటిని. ఇది యే నా జీవితమునకు ముఖ్యకారణమై యుండెను.

“చందనభాయి జీవించియుండునా?” అను సందేహమున నాహృదయమున బలుతలంపు లూరుచుండెను. ఆమె పలికిన పలుకులు నాహృదయ పేటికయందు, ప్రజ్వలించుచుండుటచేఁ, బ్రతిహింసకుఁ బ్రతిక్షణము ప్రయత్నించుచుంటిని. నాశరీరముపైగల వస్త్రములఁ జూచుకొనఁగా నందు, నా ప్రాణప్రియ యొసంగిన కర్ణభూషణము గన్పట్టెను. నే నా భూషణముఁ జూచినంత, నారక్తనాళములయం దగ్ని

ప్రతిభ

ద్వితీయ ఖండము.

పంచమ పరిచ్ఛేదము.

నాసికాపురమునఁ దగినవసతిఁ బరిశోధించుకొని, యెట్ట కేలకేర్పఱచుకొంటిని. అనంతరము కాగితములఁ గలముఁ గొని, వ్రాయవలసిన యంశముల వ్రాసి, మరునాడు రాత్రి గంగాధరరావున కొసంగితిని. ఆలేఖలంగల యంశములు:-

బాలకృష్ణ పాండురాములకు :—

మీరొనర్చిన దారుణ పాపకార్యమునకుఁ దగిన శిక్ష యొనర్పవలసి యున్నది. నేడు మొదల లోకమాసము గడవొసంగితిని. సాహసమున్న యెడల నీ మాసములోపల

అందుకె నేను సమీపముగ వారి నరయుచుంటిని. ఆదివ ల్లె నూమ్కుంచరి వచ్చుటకు విళంబమున్నదని, పాండు రాముఁడెఱింగి, బాలకృష్ణునకుఁ జెప్పెను. బాలకృష్ణుఁడు పాండురామునితో "అట్లయిన నీవిచటనుండుము. నేను తి రుగ వచ్చెదను. విశేషకార్యమున్నద"ని యనెను. పాండు రాముఁడు వలదని నిరాకరించినను, బాలకృష్ణుఁడు విశేష ముగఁ దాగియుండుటఁబట్టి, వాని పలుకులు గణింపక, వాని నిందించి, లేచి నిలచెను. పాండురాముఁడు ప్రతి మాలినను, బాలకృష్ణుఁడు పైకేతెంచెను. పాపము. మృత్యువివలకీడ్చుచుండఁ బాండురాముఁడరికట్టఁ జాలునా? నేను నాబండీతో సిద్ధముగ నుండు నంతలో నతఁడొక యెక్కా బండిపైఁ గూర్చుండి పోవుచుండెను. సత్వరముగ, వాని శకటము పోవుచుండ, నేను సహితము వెన్నంటి పోవుచుం టిని. మార్గమధ్యమున, బాలకృష్ణుఁడు దిగి, సారాయిఁ దాగ నొక దుకాణములోఁ బ్రవేశించి యించుక యాలస్య ముపైని, తిరుగ తన శకటము నధిరోహించి పోవుచుండెను. నేననుగమించుచుఁ బరికించుచుఁ బోవుచుంటిని. అనంతరము వాని బండి, యాతఁడు నివసించియున్న గృహము నెదుట నిలచియుండఁ గాంచితిని. ఆబండివాఁడు తనకు రావలసిన యద్దె స్వీకరించుకొని, తనదారిఁబట్టెను. బాలకృష్ణుఁడా యిం టఁబ్రవేశించెను. నేనాస్థలముననే కాచుకొని యుంటిని.

అంత బాపమా బాలకృష్ణుఁడు తుప్పట్లు[redacted]చుచు నెట్టకే లకించుక పిక్క బలిమిఁ జూపి, సమీపమున నున్న నాబండిపై నెక్కి "తోలు. తోలు" అని నను హెచ్చరించెను. కోరిన కోరిక నెఱవేరఁ గాలము సమీపించెఁ గదా యని యుప్పొంగుచు, నేను వాయువేగముగ శకటముఁ దోలితిని.

మార్గము సగమతిక్రమించిన య తరము చూచునప్పటికి, నాతఁడు నిద్రించుచుండెను. నా యానందమునకు మేరయున్నదా ? ఈనాటికీ దురాత్ముఁ డొంటరిగ చేఁజిక్కె గదాయని నేను సంతసింపవలదా ? పాపాత్ముని వధించుట పాపమగునా ? నా హృదయమున శల్యముగనున్న యీపాపాత్ము నెచటికిఁ గొంపోయి వధింపనౌనని భావించితిని.

సిటీమహాల్ వీధిలో నిర్మానుష్యముగనున్న గృహము నాకనులఁ బడెను. ఆ గృహసమీపమునకు నాశకటముఁ దోలుకొని పోతిని. అనంతరము బాలకృష్ణుని లోనికిం గొంపోవ మేలుకొల్పితిని. ఆతఁడించుక మేలుకొని, తెలివి యించుకంత గలిగి, "యిదియేనా స్టేష" నటంచుఁ బలుక నే నౌనని ప్రత్యుత్తరమిచ్చి, వాని నాగృహమునకుఁ గొంపోయితిని. ఆతఁడు సగము విడియు విడని కనులతో "దీపము లేకున్నదేమి" అని ప్రశ్నించెను.

నేను—భయమేమియు లేదు. దీపము ప్రజ్వలింపఁ బడును. అనిపలికి, బండి దీపముఁదెచ్చి గృహమునందుంచితిని.

హృదయాంతరాళమున నుద్రేకించుచున్న గోష క్రోధభార వహనక్లేశమునఁ, దాళఁజాలక, దీపము వాని మోము దగ్గరకుఁ గొంపోయి "బాలకృష్ణరావూ! నన్నెఱుంగుదువా?" యని ప్రశ్నింప, స్తంభీభూతుఁడై "ఎవడవు నీవు" అని పలికెను. మందు వేసి... లె మేనెల్ల మండుచుండ "నేనెవండనా? కాలయముఁడను. త్ర్యంబకరావని నన్నందురు. చందనాభాయి భర్తను జ్ఞప్తియున్నదా" అని పలికితిని. పాపమాతఁ డేమి చేయఁగలఁడు. విస్ఫారిత నేత్రములతో, మాఱినుపడి చూచుచుండెను. క్షణమాత్ర కాలమున వానికి నిరాశపుట్టెను. వాని సర్వాంగములు కంపితములై యుండ విహ్వలభావమున, కంపితగద్గదస్వరమున భయస్వేద వదనమున ననుఁ గాంచి "ఓహో! నీవా? ననుఁ జంపెదవా యేమి?" అని యించుక గంభీరముగఁ బలికెను.

నేను—లేదు. చందనభాయితో ముచ్చటలాడ బంపెదను. నీచా! మృగమును జంపునట్లు నిన్నుఁ జంపనని తొలుతనే నీకుఁ జెప్పియున్నాను. ఇదుగో యిటు చూడుము మీ పేటికయందు రెండు వత్తులు గలవు. ఇందొక దాని యందు విషమున్నది. రెండవదానియందు విషము లేదు. ఇందొకటి నీవు గైకొని తినుము. నేనొకటి గైకొనితినెదను. న్యాయస్వరూపుఁడగు భగవంతుని ధర్మవిచార మెట్లుండునో

చూడవచ్చును. నీవైన, నేనైన జావకతప్పదు.

భయముచే, విహ్వలభావమున, విషణ్ణవదనుఁడై హీన స్వరమున, దీనముగ "దయఁ దలచుము. క్షమింపుము. రక్షింపుము. ప్రాణదానముఁ జేయుము" ని పలికెను. నా సర్వాంగములు విద్యుద్వేగమునఁ, గంపించుచుండెను. ఎట్టి పాషాణమైన యాతని పలుకులకు ద్రవీభూతమై యుండుఁ గాని, నావజ్ర హృదయముమాత్ర మించుకంతయుఁ జలింపకుండెను. నేనేమి చేయఁగలను? ద్వేషమట్టిది. అప్పుడు వానిఁగాంచి నేనిట్లంటిని. "ఓరీ! దురాత్మకా! దయఁ దలంపవలెనా? క్షమింపవలెనా? రక్షింపవలెనా? ప్రాణదానముఁ జేయవలెనా? లోకములో నితర స్త్రీలఁ జెఱచి, చిరంజీవివై యుందువా?" అని యుద్రేకించి "గుణవంతరావును, వాని భార్యను, వాని కూతును జంపునప్పుడు నీకు లేని దయ నీయెడ నాకిపుడెటనుండి వచ్చునని తలంచితివిరా? నరాధమా!" అనిపలికితిని.

బాలకృ—నేను చంపలేదు.

నేను—నీవు కాకున్న నీయాజ్ఞపై జరుగలేదా? చందనభాయిని నీవు బలాత్కరించునపుడు మఱియు నామె యాత్మహత్యఁ జేసుకొనినప్పుడు, నీదయా దాక్షిణ్యముల నేకాటిలో గాల్చితివిరా? పాపాత్మా! దయయను శబ్దమున కర్థమైన నెఱుంగుదువా? చచ్చినట్లు, మాఱుమాటాడక, నీవత్తిఁ